ఉంది. అది డెమొక్రాటిక్‌గా లేదని కాదు. వారు చెప్పింది ఏమిటంటే గవర్నరు ఒకరు ఇద్దరు సిండికేటులో ఎన్నుకోబడినవారు కలిసి ఈ ముగ్గురు ఏ మనిషిని సజెస్టు చేస్తారో ఆ మనిషిని గవర్నరు నామినేట్ చేసి తీరాలి. ఒక వేళ ఆ ముగ్గురు ఏకగ్రీవంగా ఒక మనిషిని సూచించలేకపోతే వారు ఒక ముగ్గురితో ఒక పేనల్ ఆఫ్ నేమ్స్ ఇవ్వాలి. ఆ పేనల్ ఆఫ్ నేమ్సు యునానిమస్‌గా ఇస్తే ఆ ముగ్గురు ఆ పేనల్ నుంచి తీసుకునివస్తాము, నామినేట్ చేస్తాము. ఒకవేళ యునానిమస్‌గా ఆ పేనల్ తయారుచేయకపోతే ఈ సెలక్షను కమిటీలో ఉన్నటువంటివారు ఒక్కొక్కరు ముగ్గురు పేర్లు ఇవ్వండి. అప్పుడు 9 మంది పేనల్ అవుతుంది. వారిలో గవర్నమెంటు అంటే గవర్నరు షల్ నామినేటు వన్ ఎజ్ ది వైస్ చాన్సలర్. ఇన్ని కంటిన్‌జన్సీస్ పెట్టాను. ఇది పూర్తి డెమోక్రాటిక్ అంటే కాకపోవచ్చు. 5 5కి ముందే ఉన్నది ఈ పద్ధతి అందుచేత ఇది పాతవి చేయకూడదు. కేరళలో ఉన్న మాదిరిగా అన్ని పార్టీలు రూలింగు పార్టీతో సహా కాంగ్రెస్ (ఐ) తో కూడా అంగీకరించినటువంటి ఈ బిల్లు ఇక్కడ పాతది తీసివేసి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషను గ్రాంట్లు ఇవ్వడంలేదా అసలు. వారికి దానిమీద ఉన్న హక్కు వారు ఏమి చేసినా,మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు కాకతీయ యూనివర్సిటీ, నాగార్జునా యూనివర్సిటీకి ఈ రకముగా చేస్తేనే చేస్తాము అనడం అది సరికాదు. న్యాయం కాదు. డిస్‌క్రిమినేషను. అందుచేత మీరు చేస్తే కోర్టుకి వెళ్ళి కేరళ యూనివర్సిటీకి ఎందుకు ఇస్తున్నారు మాకు ఎందుకు ఇవ్వడంలేదు అంటే అది పాత యూనివర్సిటీ కొత్తగా పెట్టినవి మేము రిక్‌గ్నైజు చేయము అంటున్నారు అంటే అన్‌డిమోక్రాటిక్ అని చెప్పి దెబ్బలాడవలసి ఉంటుంది. అయినా ఆ దెబ్బలాడే పని మీరు చేయాలి. మేము బయట నుంచి బలపరుస్తాముగాని లోపల దెబ్బలాడే పని మీ పని. గవర్నమెంటుపని. అందుచేత కేంద్రం మోడల్ అని పెట్టుకోకపోయినా మేము ఆంధ్ర మోడల్ పెట్టుకున్నాకూడా ఇప్పుడు మేము ఇచ్చినసవరణ ఏమిటంటే ఈ వైస్ చాన్సలర్‌ని ఎన్నుకునే పద్ధతి ఈ పద్ధతి కాకుండా నామినీ ఆఫ్ ది చాన్సలర్ (టూ నామినీస్) ఎలక్టెడ్ బై ది సెనేట్ అని ముగ్గురుతో ఉన్నటువంటిది పెట్టి వాళ్లు ఇచ్చిన పేనల్‌ని బిట్వె గవర్నరు వైస్ చాన్సలర్‌ని చేయాలి అనే పద్ధతి పెడితే ఈ బిల్లు ఈ పరిమితులలో కొంతవరకు డిమోక్రాటిక్ చేసేదానికి ఉంటుంది అది వారిని శాటిస్‌ఫై చేయాలి. అయ్యా మేము చాలా కాలమువరకు దెబ్బలాడి దెబ్బలాడి అఖరికి విధిలేక చేసాము మరల ఆ దెబ్బలాట భవిష్యత్తులో చేయవచ్చు ముందు ఇది అంగీకరించమని మంత్రిగారు చెప్పవచ్చును గాని మేము మాత్రము మా ఆమోదము మాత్రము చెప్పము, మీరు మెజారిటీతో చేసుకోవాలి. ఎందుకంటే డబ్బు కావాలి. కాని మీరు ఏ కండిషను పెడితే దానిమీద సరతకము చేసే దానికి మేము తయారు కావడంలేదు.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పిన పాయింట్లో ఒకటి నేను క్లారిఫై చేయవలసి ఉన్నది. నేను చెప్పిన పాయింట్లో మీరు ఇట్లా చేస్తేనేగాని డబ్బు ఇవ్వము అని యు.జి.సి. అన్నది అని చెప్పి చెప్పే

అభిప్రాయం కరెక్టు కాదు నేను చెప్పిన దాంట్లో ఏమైనా పొరపాటు ఉందేమో నాకు తెలియదుగాని 12 (ఎ) క్రింద గుర్తింపుగా వైస్ చాన్సలర్ అపాయింటు మెంటు అప్పుడు పానల్ ఉండాలి అని చెప్పే, తరువాత ఇంతకు ముందు ఒక క్లాజు కూడా పెట్టి ఉన్నారు. అసలు మీరు వైస్ ఛాన్సలర్‌ని రిమూవ్ చేయ లేరు అనేటటువంటిది ఎంటూ ఉంటే మేము కాదు అని చెప్పి పొట్లాడితే వారు ఒప్పుకున్నారు. ఏదైనా కారణాలు ఉంటే రిమూవ్ చేసే పరిస్థితి రావాలి అని కాని ఒక పేనల్ ఉంటే బాగుంటుంది అనే సూచన చేశారు కాని మీరు ఇట్లాంటి పేనల్ పెట్టండి అనేటటువంటి మాట అనలేదు. అయితే వారు ఇచ్చినటువంటి రిపోర్టును కూడ మేము మనస్సులో పెట్టుకుని ఈ రకంగా మేము పేనల్ ఏర్పాటు చేస్తున్నామని అది ఓరల్‌గా చెప్పినటువంటి విషయం. వారు, మీరు ఇట్లా చేస్తే తప్ప డబ్బు ఇవ్వము అనే మాట అనలేదు. పేనల్ కావాలి అని మటుకు మాత్రము అన్నారు.

(శ్రీ ఎన్. చంద్రమౌళి:— నాగార్జున యూనివర్సిటీ ఎక్కువుట్సు నాలుగు సంవత్సరాలనుంచి కూడా అడిట్ కాలేదు అని చెప్పబడుతూ ఉంది. ఈ సంద ర్భంలో మరి ఈ ఎమెండుమెంటు తీసుకురావడం సమంజసమా ?

(శ్రీ బి. వెంకట్రామరెడ్డి :— దానికి దీనికి సంబంధం లేదు. అడిట్ అనే టటువంటిది సక్రమంగానే జరుగుతూ ఉంది. మనం ఒక పైనాన్సు ఆఫీసరుని అపాయింటు చేసి ఉన్నాము. ఆయనగారు అక్కడికి పోవడం మళ్ళీ వెనక్కు రావడం కూడా జరిగింది.

(శ్రీ ఎన్. ఎన్. ఎవ్. రెడ్డి :— మంత్రిగారు ఇప్పుడు ఈ యూనివర్సిటీ గ్రాంట్సు కమిషను గ్రాంట్సు ఇవ్వదు ఏమో అని చెప్పి నేను అనడ లేదు అంటున్నారు. In the statement of objects and reasons, it is stated like this : "In order to enable the University Grants Commission to declare those Universities fit to receive grants under Section 12-A of the University Grants Commission Act, 1956, it has been decided by the State Government, in consultation with the concerned Universities, to amend the Acts..... స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రిజన్సులో వ్రాయబడింది.

(శ్రీ బి. వెంకటరామరెడ్డి:— పెనల్ ఇట్లా ఉంటే తప్ప అనే మాట అన్నారు అనేది కరెక్టు కాదు.

(శ్రీ ఎన్.ఎన్.ఎన్. రెడ్డి:— వెంకటరామరెడ్డిగారు యూనివర్సిటీ ఏక్టుకి ఎమెండుమెంటు పెడుతున్నారు అంటే వారు దీనిని డిమోక్రిఫై చేస్తున్నారు ఏమో పెనేటుకి సిండికేటుకి ఎలక్షన్సు పెడుతున్నారేమో అని అనుకున్నాను. అది ఏమీ లేదు. తరువాత ఈ వైస్ చాన్సలర్‌ని చాల మెరిట్ వున్నవారిని వేయాలిగాని ఒక యూనివర్సిటీలో వ్యక్తిస్తాడు ఉన్నాడు కనుక ఇంకొక యూనివర్సిటీలో రెడ్డిని పెట్టాలి. ఇంకొక చాంట్లో కమ్మవారిని వేయాలి

మరోక దాంట్లో కాపుని వేయాలని ఇట్లా కమ్యూనల్ రొటేషనుమీద జరుగుతోంది. ఇప్పుడు ఈ నామినేషన్ పద్ధతిలో సిండికేటువారికి స్వార్థం ఉంటుంది. ఫలానా వారు వైస్ చాన్సలర్‌గా ఉండాలి అని ఉంటుంది.అందుచేత నామినేషన్ ఆఫ్ ది సిండికేటు అన్న మాట తీసివేసి హైకోర్టు చీఫ్ జస్టిస్ అన్నమాట ఉంచే సబబుగా ఉంటుందేమో కాబట్టి ఆరకముగా ఎమెండు చేయమని కోరుతున్నాను.

(శ్రీ ఎల్. ఈశ్వరరావు:—అధ్యక్షా, ఈ బిల్లు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నది. ఇంతకుముందు వైస్ చాన్సలర్ అప్పాయింటుమెంటు ప్రభుత్వం ద్వారా చాన్సలర్ చేసేవాడు. ఇప్పుడు నామినేషన్ ఉంది. ఇంత ప్రజాస్వామికంగా ఉన్న బిల్లుని వారు ఎందుకు అభ్యంతరం చెడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. వారు చెప్పినట్లుగా ఇప్పుడు ఏ యూనివర్సిటీకి కూడా కాపు వైస్‌చాన్సలర్ లేడు. అందుచేత ఈ బిల్లుని ఎలపరుస్తున్నాను.

(శ్రీ కె. గోవిందరావు:— ఈ ఎమెండుమెంటు తెచ్చేప్పుడు ఇది కొంత ఆలోచన చేసి ఎక్కువగా ఈ పేరల్ గురించే కాకుండా ఆసలు మొత్తం యూనివర్సిటి యొక్క విద్యావిధానాన్ని ఎడ్మినిస్ట్రేషను స్ట్రీమ్ లైను చేసేటటు వంటి పద్ధతిలో సమగ్రంగా ఇది చేసి ఉంచే బాగుంటుంది. అనేక విషయాలు ఉన్నప్పటికి 1, 2 ఉదాహరణలు మాత్రం చెబుతాను. ఆసలు ఈ యూనివర్సిటీలు ఏర్పరిచే విధానంలో ఒక స్పష్టత ఒక నిర్దుష్టమైన ఆలోచన లేదు. నాగార్జున యూనివర్సిటీని రెసిడెన్సియల్ యూనివర్సిటీ అన్నారు. 20 కిలోమీటర్ల కు లోపల ఉన్న కాలేజస్ నే దీనికి ఎఫిలియేట్ చేస్తాముగాని మిగతా కాలేజస్‌ని చేయము అన్నారు. అది సరి కాదు. మిగతా యూనివర్సిటీస్‌కి వేరకమైన పద్ధతిలో జూరిస్‌డిక్షన్ కలిగించామో దీనికి కూడా అట్లా కల్పించి ఉండాలి. దీనికి కూడా ఆ రీజియన్‌లో ఉన్నటువంటి కాలేజస్ అన్నింటిని ఎఫిలియేట్ చేసేటట్లు గవర్నమెంటు చేయాలని కోరుతున్నాను.

12-50 p.m. కొంతమంది ప్రొఫెసర్లు చెపుతున్నది ఏమంచే—సెంటర్‌లో యు.జి.సి ఉన్నట్లుగా రాష్ట్రంలో కూడా ఒక యు.జి.సి. పెట్టాలని అంటున్నారు. అక్కడ కూర్చుని నిర్ణయాలు చేయడానికి బదులుగా ఫండ్స్ ఎలా ఇవ్వాలి, ఎలా ఖర్చు చేయాలి అనేది చెప్పడానికి రాష్ట్రానికి ఒక యు.జి.సి. ఎందుకు పెట్టకూడదు అని లెక్చరర్లు ప్రొఫెసర్లు అంటున్న మాటను కూడా దృష్టిలో పెట్టుకొని దానికి ఒక సమగ్రమైన బిల్లు-తేవాలని-ఇప్పుడు ఇది పాస్ అయినా కూడా-తరువాతనైనా దీనిని స్ట్రీమ్ లైన్ చేయాలని, అందుకు ఒక సమగ్రమైన ఎమెండ్‌మెంట్ తేవాలని కోరుతున్నాను.

(Mr. Speaker in the Chair)

(శ్రీ ఎల్. ఈశ్వరరావు :— నాగార్జున యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ ఒకేసారి తెచ్చారు. నాగార్జున యూనివర్సిటీ వైన చిన్నచూపు ఉన్నట్లు కనిపిస్తున్నది. అది బాగా అభివృద్ధి చెందిన ప్రాంతమని-అభివృది

చెందని పార్టీంశాలకు ఎక్కువగా గ్రాంట్సు ఇచ్చి పైకి తేవాలని-ఈ యూనివర్శిటీని అభద్ర చేయడం సరైంది కాదు. ఈ యూనివర్శిటీకి కూడా ఎక్కువగా గ్రాంట్సు ఇచ్చి-ప్రకాశం, కృష్ణా, గుంటూరు జిల్లాలను దాని క్రిందకు తెచ్చి-బాగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

(శ్రీ బి. వెంకటరామారెడ్డి :—వారు చెప్పింది నిజం కాదు. ఏ యూనివర్శిటీని విభిన్నంగా చూడడం లేదు. సుందరయ్య గారు, గోవిందరావుగారు మాట్లాడుతూ ఈ మూడు జిల్లాలు అందులో ఉండాలని చెప్పారు. అది ప్రత్యేకంగా పరిగణించ వలసిన విషయం. వారి సూచన గమనిస్తాము. సుందరయ్యగారు మాట్లాడుతూ ఇది అన్ డెమాక్రటిక్‌గా ఉంటుంది అన్నారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ వారు రిపోర్టు ఆన్ గ్రాంట్ ఇచ్చినప్పుడు, దాంట్లో మోడ్ ఆఫ్ ఎప్పాయింట్ మెంట్స్ విషయంలో చెపుతూ-"Approval of the Government to some extent be involved," అనే మాట అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు ఛాన్స్‌లర్ ఎన్నోసార్లు చేయని సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన రికమండేషను ఛాన్స్‌లర్ వినితీరాలని ఎక్కడా లేదు. ఛాన్స్‌లర్ కు ప్రభుత్వం ఏమి చెప్పినా—ఆయన ప్రభుత్వవాణిగా ఉండవలసిన అవసరంలేదు. There are so many occasions where the Chancellor has differered with the Government while appointing the Vice-Chancellor in several States. అది వ్యక్తులను బట్టి ఉంటుంది. ఇద్దరు సపోర్టు చేసే దానినిబట్టి ఉంటుంది. ప్రభుత్వ నామినీ ఒకరు, సెనేట్ నామినీ ఒకరు ఉంటారు. ఆ ప్యానల్ నుంచి మంచి వారే ఉంటారు. ఎప్పుడూ చెడు ఉంటుందని కాదు. This is a democratic set up దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That the Nagarjuna University and Kakatiya University Acts (Amendment) Bill, 1981 be taken into consideration."

The Motion was adopted.

CLAUSE 2

Sri P. Sundaraiah :—Sir. I beg to move :

"In sub-clause (*1*) of clause 2, delete item (ii)"

"In sub-clause (1) of clause 2, for ,'(iii) a nominee of the Syndicate", substitute, "two nominees elected by the Senate."

Mr. Speaker :—Amendments moved.

(శ్రీ పి. సుందరయ్య :—ఛాన్సిలర్ కొన్ని సందర్భాలలో ప్రభుత్వంలో ఆయనకున్న సంబంధాలను బట్టి స్వతంత్రంగా చేయవచ్చు అన్నారు. ప్రభుత్వ నామినీ లేకుండా ఇద్దరు నామినీలు సెనేట్ నుంచి ఉండాలని మేము అంటున్నాము. ఆ ముగ్గిరి నుంచి ఛాన్సలర్ ఎన్నిక చేయవచ్చు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ చెప్పిన దానికి ఇది విరుద్ధంగా సిండికేటు నుంచి ఒక నామినీ,

సెనేటు నుంచి ఇద్దరు నామినీలు ఉండాలని కోరుతున్నాము. డెమాక్రటిక్‌గా ఉండడానికి ఇది అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి :—సిండికేటు సభ్యుల ఎన్నిక జరుగుతాయని నమ్మకం లేదు. వైస్ ఛాన్స్‌లర్ చాలా ముఖ్యం కాబట్టి గవర్నర్ నామినీ ఆర్ చీఫ్ జస్టిస్ నామినీ అని ఉంచే బాగుంటుంది. మంత్రి ఆలోచించాలని కోరుతున్నాను.

(శ్రీ సి. జంగారెడ్డి :— కాకతీయ యూనివర్సిటిలో వైస్ ఛాన్స్‌లర్‌ను తీసివేయాలని 18 మంది శాసన సభ్యులు కోరితే తీసివేయలేదు. ఆయన కేవలం ప్రభుత్వం చెప్పినట్లు నడుస్తున్నాడు తప్ప వేరు లేదు.

Sri B. Venkatrama Reddy :— All this is not relevant to the Bill, Sir.

యూనివర్సిటీ అటానమస్ కావాలంటారు-మళ్లీ వైస్ ఛాన్సలర్‌ను తీసి వేయాలంటారు.

(శ్రీ సి. జంగారెడ్డి:— ఆయన యూనివర్సిటీని అంతా పాడు చేస్తున్నాడు.

Sri B. Venkatarama Reddy :— It is an administrative matter which need not be brought over here.

(శ్రీ కె. గోవిందరావు:— నేను ఒక సూచన చేశాను-మన రాష్ట్రానికి ఒక యు.జి.సి. ఉండాలని.

(శ్రీ బి. వెంకటరామారెడ్డి:— నేను అంతకు ముందే సౌత్ ఇండియాకు ఒక యు.జి.సి. ఉండాలని చెప్పాను. దాని హెడ్ క్వార్టర్సు హైదరాబాదులో ఉండాలని కూడా చెప్పాను. యు.జి.సి. రాష్ట్రానికి ఉండడంవల్ల ప్రత్యేకమైన ప్రయోజనములు ఏమిటో వారు ఆలోచించి చెపితే పరిశీలించవచ్చు. అది దీనికి సంబంధించిన విషయం కాదు. అది కూలంకషంగా పరిశీలించవలసిన విషయం.

We will always welcome the constructive suggestions and we will certainly examine them.

సిండికేట్ ఎన్నికలు జరగవు అన్నారు. కౌన్సిల్‌లో బిల్లు ప్రవేశ పెట్టాము-సిండికేటుకు, సెనేటుకు ఎన్నికలు జరిగే విషయం-అప్పుడు అది ఇక్కడకు చర్చకు రాబోతున్నది. ప్రజలతో ఎన్నుకొన్న ప్రభుత్వం నామినీ, సెనేట్ నామినీ, సిండికేట్ నామినీ-ఉన్నప్పుడు సమాజ అవసరాన్ని ప్రతిబింబించి, ఆ అవసరం సాధించడానికి ఇది ప్రజాస్వామికమైన విధానంగా ఉంటుంది. అందువల్ల వారి ఎమెండ్‌మెంట్స్‌ను విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. ఆ ఎమెండ్‌మెంట్స్‌ను నేను అంగీకరించడం లేదు.

Mr. Speaker:—The question is:

"In sub-clause (1) of Clause 2, delete item (ii)."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker:—The question is:

"In sub-clause (1) of Clause 2 for "(iii) a nominee of the syndicate", substitute "(iii) two nominees elected by the Senate,"

(Sri P. Sundarayya pressed for division.)

The House divided thus:

Ayes: 12
Neos: 41
Neutrals: Nil

The amendment was negatived.

Sri N. S. N. Reddy:-Sir, I beg to move :

"In sub-clause (1) of Clause 2 for "(iii) a nominee of the Syndicate.", substitute "(iii) the Chief Justice of High Court of the State."

Mr. Speaker:—Amendment moved.

(Pause)

The question is :

"In sub-clause (1) of Clause 2 for "(iii) a nominee of the Syndicate.",' substitute (iii) the Chief Justice of High Court of the State."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :-The question is :

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 2 was added to the Bill.

Clause 3 :

Sri P. Sundaraiah:—Sir, We are not moving our amendments.

Sri N.S.N. Redddy:-Sir, I am also not moving my amendment.

Mr. Speaker :—The question is :

That Clause 3 do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clause 3 was added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title.

Mr. Speaker :—The question is :

"That Clause 1, Enacting Formula, and Long Title of the Bill do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 1 Enacting Formula and Long Title were added to the Bill.

Sri B. VenkataramaReddy :—Sir, I beg to move :

That the Nagarjuna University and Kakatiya University Acts (Amendment) Bill, 1981 be passed.

Ms. Speaker: —Motion moved.

The question is:

That the Nagarjuna University and Kakatiya University Aets (Amendment) Bill, 1981 be passed.

(Pause)

The Motion was adopted and the Bill was passed.

THE ANDHRA PRADESH GRAM PANCHAYATS AND PANCHAYAT SAMITHIS AND ZILLA PARISHADS ACTS

(SECONDS AMENDMENT) BILL, 1981.

Sri P. Seshavataram :—Sir, I beg to move :

That the Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Act (Second Amendment) Bill, 1981 be taken into consideration.

Mr. Speakea :—Motion moved.

1-00 p.m.

(శ్రీ) యం వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, అదేమిటో చెప్పమనండి, కన్ ఫ్యూజన్ గా ఉంది.

(శ్రీ) పి. శేషావతారం:— అధ్యక్షమహోళయా, ఈ బిల్లు ముఖ్యంగా మూడు ఉద్దరణాలచేత ప్రవేశపెట్టబడింది. మొదటిది ఏమిటంటే నాన్-షెడ్యూల్డ్ ఏరియాలలో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు ఇచ్చే ప్రాతినిధ్యం పరిమితమైన స్థాయికి వెళ్ళినందువల్ల వారు న్యాయంగా పొందవలసిన స్థానాలను ఇవ్వడానికి వీలుగా పాపులేషన్‌ను పరిగణించేటప్పుడు షెడ్యూల్డ్ ఏరియాలలో వున్న ట్రైబ్ పాపులేషన్‌ను మినహాయించి నాన్-షెడ్యూల్డ్ ఏరియాలలో ఉండే షెడ్యూల్డ్ ట్రైబ్ పాపులేషన్‌ను వేరుగా తీసుకొని వారి పాపులేషన్ ప్రకారం తగిన ప్రాతినిధ్యం ఇవ్వడానికి నిర్ణయించబడింది ఎలాగూ షెడ్యూల్డ్ ఏరియాలలో వారికి ప్రత్యేకంగా రిజర్వేషన్ చేయబడుతుంది కాబట్టి మళ్ళీ ఆ పాపులేషన్‌ను తీసుకువచ్చి నాన్-షెడ్యూల్డ్ ఏరియాలలో కలవ వలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించింది కనుక ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం జరిగింది. ఇక మునిసిపల్ ఏరియాలలో కూడా పై విధంగా పరిగణించే అక్కడ వేరు ప్రాతినిధ్యం ఇవ్వబడుతుంది గనుక ఇందులో ఆ పాపులేషన్‌ను కలపవలసిన అవసరం లేదని భావించబడింది. ఇక రెండవది

ఏమిటంటే తెలంగాణా ప్రాంతంలోని లంబాడీలు, ఎరుకలు, యానాది మొదలైన వాళ్లను 1976వ సంవత్సరంలో నూతనంగా షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో చేర్చడం జరిగింది. అందువల్ల రిజర్వేషన్ కల్పించేటప్పుడు వాళ్లను కూడా ఇందులో పరిగణించడానికి వీలుగా ఈ ఎమెండ్ మెంట్ తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా పంచాయతీ వ్యవస్థను పార్టీలకు అతీతంగా ఉంచాలని అందరూ అనుకున్నదే దేశంలోని పెద్దలందరూ కూడా ఒప్పుకొన్న విషయం ఇది. అందువల్ల పంచాయతీ మెంబర్సుకుగాని, అధ్యక్షులకుగాని పార్టీ సింబల్స్ ఉండకూడదన్న దృష్టితో ఈ ఎమెండ్ మెంట్ తీసుకురావడం జరిగింది.

(శ్రీ) యం. వెంకయ్యనాయుడు :—అమెండ్ మెంట్ ఉద్దేశాలు చెప్పారు. బాగానే ఉంది. మేము మొన్న హౌస్‌లో రెయిజ్ చేస్తే పంచాయతీరాజ్ మినిస్టరుగారు స్టేట్ మెంట్ ఇస్తారుకదా అని తమరు అన్నారు, అసలు పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా, జరిగితే డైరెక్ట్ ఎలక్షన్సా లేక ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్సా, అసలు జరుగుతాయా లేదా అని ప్రజలలో చాలా అపోహలు ఉన్నాయి. ఈవేళ సాయంత్రం మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఎన్నికల ప్రచారానికి ప్రారంభోత్సవం చేయవలసివుండిందని పేపర్లో వార్త వచ్చింది. అయితే అది వాయిదా పడిపోయిందనుకోండి. ఫలానా డేట్‌కు జరుగుతాయని మంత్రిగారైనా ఇప్పుడు చెపుతారేమో అనుకొంటే దానిగురించి చెప్పలేదు. ఎలక్షన్స్ ఉంటాయా ఉంటే డైరెక్టా ఇన్‌డైరెక్టా, తేదీ ఏమిటి మున్నగు వివరాలు సభాముఖంగా మంత్రిగారు చెప్పాలి, ఎందుకంటే జనంలో బయట చాలా అపోహ ఉంది. అంతేకాక అసెంబ్లీ అయిపోగానే గ్రామాలలోకిపోవాలి, కార్య రంగంలోకి దిగవలసివుంటుంది, మనం ఎలక్షన్స్‌కు ప్రిపేర్ కావాలి, అందువల్ల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి, ఏ బేసిస్ మీద జరుగుతాయి, ఎలా జరుగుతాయి అనేది క్లియర్‌గా చెపితే బాగుంటుంది.

(శ్రీ) పి. సుందరయ్య :—మంత్రిగారు ఇప్పటికైనా గత బిల్లులో ఉన్న లోపాలను సవరిస్తూ కోర్టుకు పోయే అవకాశం లేకుండా చేసినందుకు ధన్యవాదాలు చెపుతున్నాను. ఇదివరకు ఏమున్నప్పటికీ చేసిన పొరపాట్లనుదిద్దుకోవడాని కిముందుకు రావడం గొప్ప విషయమే అనుకోండి. ఏమైనాకూడా ఆ విషయంలోకి నేను పోవడం లేదు. ఈరోజు సమస్య ఏమిటంటే పంచాయతి ఎన్నికలు, సమితి ఎన్నికలు జరుగుతాయా అనేది తెగకుండా ఉంది. జూన్ 9న జరుపుతామని ఇక్కడ హామీ ఇచ్చి ఉన్నారు, పంచాయతి సమితి ఎన్నికలు కూడా జరుపుతామన్నారు. ఈ సందర్భంలో సర్పంచులు, పంచాయతి సభ్యుల ఎన్నిక మే 27వ తారీఖునో, లేకపోతే జూన్ 1వ తారీఖునో అవుతుందని చెప్పి నోటిఫికేషన్స్ ఉన్నాయి. 27నాడు జరపాలంటే 8వ తారీఖు నోటిఫికేషన్ ఇవ్వవలసివస్తుంది. ఈవేళ వస్తుందనుకోండి, వస్తే మంచిదే, కాని తరువాత ఏమిటి? గ్రామ పంచాయతి ఎన్నికల తరువాత సమితి ఎన్నికల తేదీ ఏమిటి? సమితి అధ్యక్షులను సాధారణ ఓటర్లందరూ ఎన్నుకోవాలనేది ఇదివరకు ఉంది. పత్రికలో వచ్చిన వార్తలను బట్టి

అధికార పార్టీలో ఏమిజరింగిందో ఆ చర్చల్లోకి నేను పోదలచుకోలేదు ఎందుకంటే దానిమీద మికు కోపం వస్తుంది, మాకూ కోపం వస్తుంది. మా పార్టీలో ఏమి జరిగిందో మీకేమి తెలుసు, మీరు హాజరయ్యారా అంటారు, హాజరు కాకపోయినా గోడలకు రంధ్రాలు ఉంటాయి. కాబట్టి మాకు తెలిసిందని మేము చెప్పవచ్చు అందువల్ల దాని జోలికి నేనుపోవడంలేదు అధికార పార్టీలో ఉన్నారు కాబట్టి మీరు ఏమి చేయబోతున్నారో ప్రజలకు చెప్పాలి. సమితి అధ్యక్షులను ఎలా ఎన్నుకొంటారు? ఇప్పుడున్న చట్టం ప్రకారం సరాసరి ఎన్నుకొంటారా అంటే మాకు తెలిసిన వార్తలను బట్టి, పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి అధికార పార్టీలో ఉన్న రెండు పక్షాలవాళ్లు చెప్పినదానిని బట్టి పరోక్ష ఎన్నికలు పెడితే మంచిదనే ధోరణి ప్రబలంగా ఉంది. దానిగురించి ముఖ్యమంత్రిగారికి అధికారం ఇవ్వబడిందని అన్నారు ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తారు? ఒకరు ఒక తట్టు, మరొకరు మరొతట్టు లాగితే ఏమిచేయాలన్నది ఆయన ఇంకా నిర్ణయం చేసుకోలేదని అనిపిస్తుంది, నిర్ణయం చేస్తే ఇదివరకే శాసనసభకు రావాలి, కాని అది రాలేదు.

1-00 p. m. మేము యిదివరకే సరాసరి ఎన్నికలు పెట్టమన్నాము. సర్పంచులను, పంచాయతీ సభ్యులను ఎక్కువ చేశారు, ఇదివరకు 50 మంది ఉంటే ఒక్కొక్క సమితిలో యిప్పుడు 500 కావచ్చు. మాక్సిమమ్ 1000 కావచ్చు. కాంప్‌లు పెట్టి నానా భీభత్సం చేస్తారు పరోక్ష ఎన్నికలు పెడితే. ప్రజాతంత్రానికి చాల అసహ్యం వేస్తుంది. సమితి అధ్యక్షులకు పరోక్ష ఎన్నికలు పెట్టినట్లయితే ఈ పద్ధతి ఉంటుంది కాబట్టి సరాసరి ఎన్నికలు పెట్టండి. అదే రకంగా జిల్లా పరిషత్‌లకు పెట్టండి. పెట్టినప్పుడు మేము సూచన చేసినాము. అది ప్రభుత్వానికి ఎక్కువ ఖర్చు కాకుండా ప్రజాతంత్రంగా ఉండేటట్లు అన్నిటికి ఒకటే పర్యాయం పెట్టండి. పంచాయతీ వార్డులకు, సర్పంచులకు, సమితి వార్డులకు సమితి అధ్యక్షులకు, జిల్లా పరిషత్ సభ్యులకు యిన్‌డైరక్టుగా పెట్టి వీటన్నిటిని చేయండి. ఇది సర్వంగా ప్రజాతంత్రంగా ఉండాలంటే వార్డుల విభజననుబట్టి కాదు. గ్రామాన్నంతా ఒక యూనిట్‌గా తీసుకోండి. సమితి నంతా ఒక యూనిట్‌గా తీసుకోండి. అక్కడ పార్టీ బేసిస్ మీద, ఏ పార్టీకి దామాషా పద్ధతి మీద ఎన్ని ఓట్స్ వస్తాయనే దాని ప్రకారం చేయండి. జర్మన్ మోడల్ అంటారు. లిస్టు సిస్టమ్ పెట్టి చేయండి. అదంతా పెట్టదలచుకోలేదు. మరల ఒక పర్యాయం జ్ఞాపకం చేస్తున్నాను. ఆ విధంగా ప్రభుత్వానికి అదనపు ఖర్చు ఉండదు. వెళ్ళినా ఓటరు ఫలానా పార్టీకి, వారు చెప్పిన అభ్యర్థులకు ఓట్ చేస్తున్నాము అని చెప్పినప్పుడు ఆ దామాషాని బట్టి ఒక పర్యాయం ఓట్ చేస్తే ఏ ఏ పార్టీకి ఎన్ని ఓట్స్ వచ్చినాయి అని చెప్పిన తరవాత దానిని ఆధారంగా చేసుకొని పంచాయతీలో ఆ పార్టీకి ఎన్ని స్థానాలు ఉండేది, సమితిలో వారికి ఎన్ని స్థానాలు ఉండేది తెలుస్తుంది. ఆ దామాషా ప్రకారంగా లిస్ట్

యిస్తారు. మాకు యిన్ని వోట్స్ వస్తే ఈ డామాషా ప్రకారం ఈ వరసన వస్తుంది అని. దీనివల్ల ఎత్తుకుపోయే గొడవలు ఉండవు కాంప్ చెట్టే గొడవలు ఉండవు. ప్రజల అభిప్రాయం స్పష్టికరిస్తుంది. డబ్బు పెట్టి కొను కోవలసిన అవసరం ఉండదు. ఇప్పుడు ఒకరిని ఓడించాలంటే ఎక్కువ డబ్బు ఖర్చు పెడితే ఓడించవచ్చు. గెలవాలనుకుంటే ఎక్కువ డబ్బు పెట్టుకొని గెలవ వచ్చు. మతతత్వాలు, కులతత్వాలు యివన్నీ పెట్టుకొని గెలవవచ్చు. గ్రామం యూనిట్ అయినప్పుడు, సమితి యూనిట్ అయినప్పుడు మీరు ఎంత ప్రయత్నం చేసినా, అందరిని రానీయకుండా, ప్రతి వజ్రాన్ని గాని, అధికార పీఠాన్ని గాని ఏ ఒక్కరిని కూడా రానీయకుండా చేయడం సాధ్యం కాదు. వారికి ఉన్న బలాన్ని బట్టి వస్తున్నది, ఒక వ్యక్తిని ఓడించడం అనేది సాధ్యం కాదు. ఆ పార్టి ఏ వ్యక్తికి ఉన్నది అంటారో అతనిని ఓడించడం సాధ్యం కానే కాదు. ఆ పార్టీకి సున్న ఓట్లు చేస్తే తప్ప. అందుచేత కరప్షన్ తగ్గించాలన్నా డబ్బు ప్రాబల్యం తగ్గించాలన్నా డామాషా ఓటింగ్ ఒక్కటే మార్గం అని మేము చెపితే చాల గందరగోళంగా ఉంటుంది, మేము చేయము అన్నారు. అయినా ఎన్నికలు జరపమన్నాము. ఆ ఎన్నికలు కూడా పోయినాయి, మరల కాంపులు పెట్టేటటువంటి పరిస్థితి రాబోతున్నది. వారు అధికార పార్టీకాబట్టి వారు ఏ నిర్ణయం చేస్తారో మాకు ఇంతవరకు తెలియదు. దానికి సంబంధించి ఏమి చేస్తారో మాకు తెలియదు. 7వ తారీఖుతో శాసనసభ అయిపోతుంది. స్పీకర్ గారు ఎనౌన్స్ చేసిన దానిప్రకారం. ఈ లోపల చెపుతారా లేదా అనేది మాకు అనుమానంగా వున్నది. పరోక్ష ఎన్నికలే అయితే బిల్లు రావలసివున్నది. బిల్లు రాకపోయినా మీకు అధికారం వున్నది. శాసనసభను పంపించి రెండవ రోజు ఆర్డినెన్స్ తేయడం సాంప్రదాయం అయిపోతుంది మన ప్రజాతంత్రంలో. ఆర్డినెన్స్ పరిపాలన ప్రజాతంత్రం అయిపోయింది. ఎట్లా చేస్తారో ఏమో తెలియదు. ఇప్పటికి కూడ ప్రత్యక్ష ఎన్నికలు పెట్టే దానికి ఎడ్మినిస్ట్రేటివ్ చిక్కులు ఏమి లేవు. ఏ రోజు అయితే పంచాయితి ఎన్నికలు పెడుతున్నారో సర్ పంచ్ కి కూడ అక్కడే యింకొక బాలెట్ పెట్టె పెట్టి, అక్కడే సమితి అధ్యక్షులకు కూడా ఓటు వేయండి అని చెప్పవచ్చు. బాలెట్ పేపర్ ప్రింట్ చేయడం కష్టం అన్నారు. తారుమారు చేసే దానికి కష్టం అనే ఒక వాదన వస్తున్నది లేదా సమితికి ముందుగానే వోటర్స్ నామినేషన్ వేయవచ్చు. లేసిన తరువాత ఆ సమితికి అధ్యక్షులుగా ఉండ దలచుకొన్న మనిషి యిండిపెండెంట్ ముసుగు వేసుకొని—నిజంగా పార్టీ అభ్యర్థి అయి ఉంటాడు. రేర్ గా యిండిపెండెంట్ అభ్యర్థి ఉంటాడు. అతని కోసం ప్రతివార్డులోను, ప్రతి సర్ పంచ్ ని కూడా ఓటు చేసే వారు ఎవరని మొట్టమొదట కాన్ వాస్ చేసుకుంటారు అందుచేత ప్రచారం అవసరం లేదు. ఏ రోజు ఎన్నిక జరుగుతుందో, ఆ రోజే ఫలానా అభ్యర్థికి అని చెప్పి బేలట్ పేపర్ ప్రిట్ చేసుకోవచ్చు. అందుచేత దిల సమస్య కాదు. అదీ ఒక్కటే కొంతవరకు అయినా డెమొక్రాటిక్‌గా ఉంటుంది.

ఆదిచేయరు. చేయమని మా డిమాండ్, చేయలేకపోయినప్పుడు యింకో ఆల్టర్నేటివ్ చెప్పాము. పరోక్ష ఎన్నికలు అయినా సర్పంచ్‌లను, పంచాయితి సభ్యులను ఎన్నుకొన్నప్పుడు ఆ రోజే ఈ సమితి అధ్యక్షులను కూడ అక్కడికక్కడే ఓటర్స్ ఎన్నుకొనేటట్లు చేయండి. నామినేషన్ చిక్కులేదు. కాంప్లగొడవ పోతుంది. నగుబాట్లు కాకుండా ఉంటాము అని చెపుతున్నాను. కనీసం అదైనా చేయండి. ఏవో ఎడ్మినిస్ట్రేటివ్ కారణాలు ఉన్నాయి, చేయడం సాధ్యం అవుతుందో లేదోనని ఆలోచిస్తామనే రీతిగా అంటున్నారు. అదైనా చేస్తే కొంత వరకు బాగా ఉంటుంది మన ప్రజాతంత్రం భ్రష్టత్వం కాకుండా గెలిచిన వారు ఎవరికి ఓటు చేసుకున్నా చేసుకుంటారు. అంతవరకు జరుగుతుంది. అందుచేత నేను ఈ విషయాలు తీసుకొని వస్తున్నాను. ఈ బిల్లు వరకు నేను ముందుగానే మంత్రిగారికి ధన్యవాదాలు చెప్పాలి. చేసిన బారపాట్లు కోర్టుల వరకు పోకుండా దిద్దుకొనే ధైర్యంగా ముందుకు వచ్చినందుకు సంతోషం. మరల యిటువంటి తప్పులు చేసి దిద్దుకోకుండా మేము చెప్పినది విలువ యిచ్చి ఈ పద్ధతి అయినా చేయండి. 3 ఆల్టర్నేటివ్స్ చెప్పాము. దామాషా వోటింగ్ ఒప్పుకోరు. ప్రత్యక్ష ఎన్నికలు అదైనా చేయండి. డబ్బు అదనంగా కాదు. డబ్బు మిగులుతుంది. ఒకవేళ ప్రత్యక్ష ఎన్నికలు కూడా అంగీకరించకపోతే పరోక్ష ఎన్నికలు నిర్ణయించితే అదేరోజున సమితి అధ్యక్షుణ్ణు కూడ అప్పటికప్పుడే ఎన్నుకొనేటట్లు ఆ ఏర్పాటు అయినా చేయండి అనేదే మా కోరిక. దానిని దృష్టిలో పెట్టుకొని చేస్తారని ఆశిస్తున్నాము. అందాక చెప్పినట్లు 5 గాని, 10గాని ఎన్ని అయినా గాని పరిగ్రీవంగా వచ్చి చేస్తే మన దేశానికి కొంచెం అయినా ఉపయోగంగా ఉంటుందని చెపుతున్నాను.

శ్రీ సి. హెచ్. కాశయ్య:—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఎమెండ్‌మెంట్‌ను బలపరుస్తున్నాను. ఆ ఎమెండ్‌మెంట్ నాన్ షెడ్యూల్డ్ ఏరియాకు సంబంధించిన ఎమెండ్‌మెంట్. మన రాష్ట్రంలో షెడ్యూల్డ్ ఏరియాస్, నాన్ షెడ్యూల్డ్ ఏరియాస్ ఉన్నాయి. ముఖ్యంగా ఖమ్మం, విశాఖపట్టణం, గోదావరి, శ్రీకాకుళం జిల్లాలలో షెడ్యూల్డ్ ఏరియాస్ అనేవి చాల ఎక్కువ భాగం వున్నాయి. ఖమ్మం జిల్లాలో 18 బ్లాక్స్ ఉంటే 8 బ్లాక్స్ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నాయి. ఈ ఎమెండ్‌మెంట్ రాకముందు సెక్షన్ 12 కు తెచ్చిన ఎమెండ్‌మెంట్ ద్వారా ఆ జిల్లాలో ఉండే జనాభా మొత్తాన్ని తీసుకొని ఆ జిల్లాలో ఉన్నటువంటి షెడ్యూల్డ్ తెగల గిరిజనుల జనాభా తీసుకొని ఆ దామాషా ప్రకారంగా సర్పంచ్ పోస్ట్స్‌ను నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో కూడ రిజర్వ్ చేయమన్నారు. ఖమ్మం జిల్లాలో గిరిజనుల జనాభా దృష్టిలో పెట్టుకొన్నప్పుడు—1978 లో ఎన్యూమరేషన్ చేసిన తరువాత లంబాడీలను కలిపిన తరువాత 24 శాతం వారు ఉన్నట్లుగా తేలినది. ఈ 24 శాతం, మన రాష్ట్రంలో హరిజనులకు 14 శాతం యిచ్చారు కాబట్టి 24 + 14—38శాతం చొప్పున నాన్ షెడ్యూల్డ్ ఏరియా బ్లాకులలో రిజర్వ్ చేయడం జరిగింది. ఖమ్మం

జిల్లాలో ఉన్న 18 బ్లాకులలో 5 బ్లాకులలో 88 శాతం చొప్పున సర్ పంచ్ పోస్ట్స్ రిజర్వ్ అయినాయి గిరిజనులకు, హరిజనులకు. షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నటువంటి 8 బ్లాకులలో అన్ని గ్రామ పంచాయితీలలో యిరెస్పెక్టివ్ ఆఫ్ పాప్యులేషన్ గిరిజనులకే రిజర్వ్ అయినాయి. ఖమ్మం జిల్లాలో వున్నటువంటి 460 గ్రామ పంచాయితీలలో నూటికి 70 గ్రామ పంచాయితీ సర్ పంచ్ పోస్ట్స్ గిరిజనులకు, హరిజనులకు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయి. 30 పర్సంట్ మాత్రమే గిరిజనేతరులకు హరిజనేతరులకు రిజర్వ్ చేయబడినాయి. సెక్షన్ 12 యొక్క ప్రభావం ఈ ఎమెండ్ మెంట్ ద్వారా వచ్చిన మార్పువల్ల షెడ్యూల్డ్ ఏరియా జనాభాను లెక్కపెట్టే అవసరం లేదు. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో వున్న జనాభాను నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో వున్న గిరిజన జనాభాను ఆ దామాషా ప్రకారంగానే చేయమన్నారు కాబట్టి యిప్పుడు రిజర్వేషన్స్ గిరిజనులకు దీని ప్రకారంగానే దక్కినాయి. ఇందులో రీజనబుల్‌గా వున్నది, యిది వాస్తవమే. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో నివసిస్తున్నటువంటి గిరిజనులయొక్క క్షేమం గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వం షెడ్యూల్డ్ ఏరియాలో నూటికి 90, 80 ఉన్నటువంటి గ్రామాలలో ఉన్న గిరిజనేతరులయొక్క క్షేమం గురించి వారి యొక్క ప్రజాస్వామిక హక్కుల గురించి, వారు ఈ లోకల్ బాడి, లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్‌లో భాగస్వాములు అయ్యే విషయం గురించి నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సబబు అనే దానిని గురించి తీవ్రంగా ఆలోచించాలి అని మీ ద్వారా మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో ఉన్న కొత్త గూడెం పంచాయితీ సమితిలో 88 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఒక్క పంచాయితీ, పాలవంచ పంచయితీ యిండస్ట్రియల్ ఏరియా—ఒక్కటే నాన్ షెడ్యూల్డ్ ఏరియా మిగతా 87 గ్రామ పంచాయితీలు షెడ్యూల్డ్ ఏరియాలనే ప్రకటించబడ్డాయి. ఈ షెడ్యూల్డు ఏరియా అనేది మన రాష్ట్ర ప్రభుత్వం యిప్పుడు ప్రకటించినటువంటిది కాదు. ఎప్పుడో హైదరాబాదు రాష్ట్రం 70 సంవత్సరాలు 100 సంవత్సరాలకు పూర్వమే ప్రకటించారు. కాని, యీనాడు ఆ జనాభాను దృష్టిలోకి తీసుకుంటే — ఒక్కొక్క గ్రామంలో పది పర్సెంటు గాని, ఐదు పర్సెంటుగాని, ఒక్క పర్సెంటుగాని ఏమాత్రము కూడా లేని గ్రామాలు వున్నయి. ప్రభుత్వంవారు లెక్కలు సేకరించారు.. మా సమితిలో వున్న 87 గ్రామాలలో చూసినట్లయితే—8 గ్రామాలలో మాత్రమే నూటికి 26 మంది కంటె ఎక్కువ గిరిజనులు వున్నారు. నూటికి 26 మంది కంటే ఎక్కువ మంది వున్నవారికి రిజర్వేషన్ యివ్వడంలో కొంత న్యాయం వుంది. అంత జనాభా వుండి కాబట్టి ఆ సర్ పంచ్ పదవిని నిర్వహించడానికి చదువుకున్న వారో లేక కొంత దతత గలిగిన గిరిజనులు లభించడానికి అవకాశంవుంది. కాని వారు తీసిన జనాభా లెక్కల ప్రకారమే, నా వద్ద వున్న లిస్టులో— నూటికి పది మంది కంటే కూడా తక్కువ జనాభా వున్న పంచాయితీలు కూడా వున్నాయి. కొన్ని గ్రామాలలోనైతే ఒక్కఓటుగు కూడా లేని గ్రామ పంచాయితీలు కూడా వున్నాయి. ఆ పంచాయితీలకు యిప్పుడు వున్న చట్టం ప్రకారం సర్ పంచ్‌కు

ఎలక్షన్ పెట్టే అవకాశమే లేదు. 1976లో వచ్చిన యీ గ్రామ పంచాయితీ చట్టంలో మన రాష్ట్రపరిభుత్వమే, మన ఇందిరా కాంగ్రేసు పరిభుత్వమే నూటికి 26 మంది కంటే ఎక్కువ జనాభా గిరిజనులు వున్న పంచాయితీలను మాత్రమే గిరిజనులకు కేటాయి చడం జరిగింది. రిజర్వు చేయడం జరిగింది. ఇది మన పరిభుత్వమే చేసింది, కాని, యిటీవల సెక్షన్ 12 అనే అమెండ్‌మెంట్ ద్వారా వచ్చిన పరిణామమేమంటే—షెడ్యూల్డు ఏరియాలో వున్న అన్ని గ్రామాలను గురుగుత్తగా ఆ గ్రామంలో అసలు జనాభా వుంటా, లేదా అనే విచక్షణ కూడా లేకుండా, దాని గురించి పరిశీలించకుండా, తుణ్ణంగా ఆలోచించకుండానే ఇక్కడ నుంచి మనం ఒక చట్టం చెయ్యడంవల్ల ఆ ప్రాంతాలలో చాలా తీవ్రమైన పరిణామాలు వచ్చాయి. సభ్యతతో వున్న ప్రజలమధ్య, అనవసరంగా—గిరిజనులు గిరిజనేతరులు అనే ఒక ఘర్షణ భావన తీసుకొచ్చింది, అంతే కాదు, గిరిజనులకు మీరు అవకాశం యిస్తున్నారు. హరిజనులం మేము వెనుకబడినవారం మాకు సర్‌పంచ్‌లుగా నిలబడే అవకాశం లేదా? అనే భావన హరిజనులలోచాలా హెచ్చుగా మా ప్రాంతాలలో కనిపిస్తున్నది, కాబట్టి, యిది చాలా తీవ్రమైన విషయమని మనవిజేస్తున్నాను. అందువల్ల మీద్వారా మంత్రిగారిని నేను కోరేదేమంటే—'76లో అన్ని విషయాలు సమగ్రంగా ఆలోచించినతరువాతనే—ఎక్కడయితే నూటికి 26 మంది కంటే ఎక్కువమంది గిరిజన జనాభావుందో ఆ సర్‌పంచ్‌లను వారికి రిజర్వు చెయ్యాలనే నిర్ణయం యీ చట్టంలో చేశారు, తిరిగి అదే చట్టాన్ని మనం ఒక అమెండ్‌మెంట్ ద్వారా యీ రోజు గాని, రేపుగాని, ఎన్నికలకుపోయేముందు తీసుకొచ్చినట్లయితే కొంతన్యాయంచేసినవాళమవుతాము. లేకపోతే, ఏ మాత్రం ఒక పర్సెంట్ గాని, మూడు పర్సెంట్ పావులేషన్ లేనిచోట కూడా వాటిని రిజర్వ్ చేసి, ఎవరో ఒక అమాయకుణ్ణి సర్‌పంచ్ గా—తప్పదు కాబట్టి—ఎన్నిక చేసి తీసుకువస్తే, కూర్చొబెడితే, అతన్ని ఎవరో గుమస్తా మోసం చేసి, చివరకు వేలిముద్రలు వేయించి—ఉత్తినే బకాయిలు పడిన కేసులు కూడా యీనాడు మా ఖమ్మం జిల్లాలో చాలా వున్నాయి—మా ఖమ్మం జిల్లాలో భద్రాచలం, నూగూరు, బూర్గంపాడు, మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు, ఆశ్వారావుపేట యీతాలుకాలు అన్నికూడా షెడ్యూల్డు ఏరియాలోనే వున్నాయి కాబట్టి, విశాఖపట్టణంలో అన్ని జిల్లాలలో కూడా వున్నాయి. మీద్వారా యీ విషయం పరిశీలించమని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—మీ సజెషన్ బాగుంది. ఈ సజెషన్ ముందే ఎందుకు చెప్పలేదు?

శ్రీ వి సుందరయ్య:—అధ్యక్షా, ఆ బిల్లు వచ్చినవ్వుడు క్లాజు క్లాజుకు గట్టిగా దెబ్బలాడాము. కాని, ఆ రోజున వారు కాంగ్రేస్ మాండేట్ పెట్టి, దానిని తోసిపుచ్చేశారు. నేను యిందాకే చెప్పాము ఒక పోరాటంతో ధైర్యంగా వచ్చి దిద్దుతున్నారు, ఇప్పుడైనా యీ విషయంలో రేపు రాని ఎల్లుండిగాని వారు కాబినెట్‌తో ఒప్పించి బిల్లు తీసుకువస్తే యిది న్యాయమైన బిల్లు అవుతుంది,

(శ్రీ సిహెచ్. కాళయ్య :—ఈ బిల్లు వచ్చినప్పుడు నేను హాస్పటల్‌లో వున్నాను. అందువల్ల, అప్పుడు నేను యీ సూచన చెయ్యలేదు.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :— అధ్యక్షా, పంచాయితీలకు, పంచాయితీ సమితులకు యీ యాక్టులో అమెండుమెంటు తీసుకురావడం ప్రభుత్వానికి చాలాచాపు అలవాటు అయిపోయింది. కాని, ఎలక్షన్సు మాత్రం జరగడం లేదు. మేము అక్కడకు వెళ్ళినప్పుడు గాని, ఇక్కడకు వచ్చినప్పుడుగాని అసలు ఎలక్షన్సు వుంటాయా, లేదా ? అని అంచే ఏమీ చెప్పలేని, తెలియని పరిస్థితిలో పడుతున్నాం. వారికి తెలిసిన మంత్రులవద్దకు వెళ్ళి అడిగితే వారు కూడా ఎలక్షన్సు వుంటాయని చెప్పడం లేదు. వుండవనీ చెప్పడం లేదు. పెద్ద అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఏడవ తేదీన మన సమావేశం పూర్తి కానుంది. ఇటువంటి సందర్భంలో పంచాయితీరాజ్ మినిస్టర్ గారు యిప్పుడు అమెండుమెంటుతీసుకొచ్చారు. ఈ అమెండుమెంటుకు మాకు ఆక్షేపణేమీ లేదు. బలపరుస్తున్నామనుకోండి. ఎలక్షన్సు జరపము. మా పాలసీ యిది, ఇదిగో డైరెక్టు ఎలక్షను జరుపుతాము, లేక ఇన్‌డైరెక్టు ఎలక్షన్సు జరుపుతాము, అని వారింతవరకూ ప్రకటించకపోవడం చాలావిచారకరం. నూటికి 80మంది ఎలక్షన్సు జరగవనే అభిప్రాయంలోనే వున్నారు. వారికి ప్రిపరేషన్ మూడ్ కూడా లేదు. దానిక్కారణం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపించడమేనని అందరూ ఫీల్ అవుతున్నారు. వారే చట్టం చేస్తారు, కాని దానిని వారు అమలుజరపరు. మీ పంచాయితీరాజ్ యాక్టులో-ఆరు మాసాలలోపల గ్రామ సభ జరపలేకపోతే సర్ పంచ్ రిమూవల్‌కు యాక్టులో ప్రొవిజన్ వుంది. అటువంటప్పుడు, కృష్ణా జిల్లా లోని నాగాయలంక సర్ పంచ్‌ను ఎట్లా రి ఇన్‌స్టేట్ చేశారు? మీరు యాక్టుచేస్తారు. దానిని అమలుజరపడంలో చిత్తశుద్ధి చూపరు. యాక్టు చేస్తారు. అమలులో దానికి కాంట్రడిక్టరీగా చేస్తారు, మమ్మల్ని ప్రిసైడింగ్ మెంబర్సు అన్నారు. అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ ప్రిసైడింగ్ మెంబర్సు కన్‌సల్ చేమన్నతోనే జరగాలి అన్నారు. 80-4-81 వ తేదీన జిల్లా పరిషత్తు సెక్రెటరీ నుంచి ఐ. డి. ఓ లకు టెలిగ్రాఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ వస్తాయి—1-8-81న మీరు మూడు, యీ మూడు గ్రామాలలో స్కీమ్సు ఇంప్లిమెంట్ చెయ్యండి అని. ప్రిసైడింగ్ ఎం.ఎల్.ఏ.ను కన్‌సల్టు చేశారా? ఆ ఛాన్సు యివ్వలేదు. ముందు మీరు చెప్పింది మీరు అమలు జరపండి. కాబట్టి, యీ అమెండుమెంటును బలపరుస్తూ, ఎలక్షన్సు స్పెసిఫిక్‌గా ఫలానా విధంగా ఫలానప్పుడు జరుపుతామని కేటగారికల్‌గా ప్రకటించమని నేను కోరుతున్నాను.

(శ్రీ కె. గోవిందరావు :—మిస్టర్ స్పీకర్, సర్, ఈ పంచాయితీ ఎన్నికలకు ఏమి గ్రహణం పట్టిందోగాని, దీని వెనక ఏమి ప్రభవవేదన యిమిడివుందో గాని, మంత్రిగారు మంచి అమెండుమెంటు తీసుకున్నారు, పంతోషం-కాలుగులో ఒక స్టామెక వుంది-అయ్యా వార్లంగారు ఏమి చేస్తున్నారంటే, చేసిన తప్పులు దిద్దుకుంటున్నారని-అనిపిస్తుంది. గంటనేపు యిక్కడ చర్చ జరిగిన తరువాత,

సుందరయ్యగారు పదిసార్లు చెప్పిన తరువాత, మేమందరం ఎడ్వొకేట్ జనరల్‌ను కన్‌సల్ట్ చెయ్యమని చెప్పినప్పటికీ కూడా చెయ్యలేదు.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు శాసనార్థాలు ఎందుకు, దీనిపై మాట్లాడండి.

(శ్రీ) కె. గోవిందరావు :—ఇప్పుడే అవన్నీ ఎట్లా మరచిపోతామండీ, మళ్లీ యిటువంటి తప్పులు చెయ్యకుండా వుండాలనే ఉద్దేశంతో యిదంతా చెబుతున్నాను. మరొక పొరపాటును పదిలిపేస్తే ఎవరైనా హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకుంటే మేము చెప్పిన ప్రమాణం మరల వస్తుంది. అటువంటివి రాకుండా చూడాలని కోరుతున్నాను. కాళయ్య గారు రిలెవెంట్ పాయింట్ రైజ్ చేసారు. మా ప్రాంతంలో ఈ వరణం లేనందువల్ల గగ్గోలు వచ్చింది 14 శాతం రిజర్వేషను ఉంది. 15 వేల జనాభా ఉన్న సమితి హెడ్ క్వార్టర్సులో నలుగురు వోటర్లున్న గ్రామం గిరిజన గ్రామమైనది. మునకపాకలో 10 వేల జనాభా ఉంటే ఒక్క వోటు ఉంటే ఆ గ్రామం రిజర్వ్ అవుతుంది. తుమ్మపాలెం గ్రామంలో మూడు నాలుగు కటుంబాలున్నాయి. వోటరు లేడు. అనప్పటికీ రిజర్వ్ అయింది. కాళయ్య గారు చెప్పింది కూడా రెక్టిఫై చేయవలసి ఉంది. ప్రత్యక్ష, పరోక్ష ఎన్నికలు గురించి ఒక మాట చెబుతాను. ఇంతకాలం ప్రత్యక్ష ఎన్నికలు జరుపుతామని చెప్పి ఇప్పుడు మరల మార్చినట్లే, లేదా సగం సగం మార్చినట్లే ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి ఏర్పడుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని మరొక వోటు ఇచ్చి సమితి ప్రసిడెంటుకు కూడా ఎన్నిక జరిపితే ప్రజలలో అసంతృప్తి రాకుండా పోతుందని మనవిచేస్తున్నాను.

1-30 p. m.

(శ్రీ) జి. సుందరరామయ్య :—అధ్యక్షా, ఈ ముందున్న బిల్లును నేను బలపరుస్తున్నాను. పెద్దలు సుందరయ్య గారు మాట్లాడుతూ ప్రత్యక్ష, పరోక్ష ఎన్నికలలో పరోక్ష ఎన్నికలనే మాట ఎక్కువగా వినబడుతోంది అన్నారు. వారి ఎజెండాలో ప్రిజంప్షనో తెలియదుకాని దానికి ఆధారం పత్రికలలో వచ్చిన వార్తలే అయితే కొందరు పార్టీ సిద్ధాంతాలలో నమ్మకం లేని వారు ప్రచార బలంతో పత్రికలలో వేయించిన వార్తలనే మా పార్టీమీద రుద్దడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు పైటనుంచి లోపల ఉన్న ఇటువంటి వ్యక్తులతో మా పార్టీని సాబజేబి చేసే ప్రయత్నం అని చెప్పక తప్పదు.

(శ్రీ) కె. గోవిందరావు :—ప్రత్యక్షంగా శాసన సభలో జరిగే వ్యవహారాలే చెబుతున్నాయి కదా.

(శ్రీ) జి. సుందరరామయ్య :—జరుగుతాయా జరుగవా అనే అనుమానాలు ఎందుకు వచ్చాయి. ఎన్నికల విషయంలో ?There is an Act passed by this House. Is it not respected to-day? For this, why are they expecting an Ordinance? Why should they have such doubts and is it to say that they wanted the House should be by-passed. This House is having Act before it and it ish v going to the Polls with the Act

and how an able Leader of the Opposition like Sri Sundarayya garu has got a doubt about these things?

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—ఎంత అమాయకంగా మాట్లాడుతున్నాడండి. పార్టీ మీటింగులో డైరెక్టు ఎలక్షన్‌కు తీవ్రంగా వాదించాడాయన.

(శ్రీ వి. రంగారావు:— అధ్యక్షా, సభ ఎదుట ఉన్న బిల్లును మేము బలపరుస్తున్నాము. మనుష్యులు లేక పోయినా నాన్-షెడ్యూల్డ్ ఏరియాల్లో 5 శాతం మనం ఎట్లా ఇచ్చామో షెడ్యూల్డ్ ఏరియాల్లో ఇతర కులాలకు కూడా స్థానాలు కల్పించి న్యాయం చేయవలసి ఉంది. మంత్రిగారు దీనిని గమనిస్తారు అనుకుంటాను ఏ విధంగా చేయబోతున్నారో కాంటగ్రివర్సీ లేకుండా స్టేటు మెంటు చేస్తారు అనుకుంటాను. శేషావతారంగారిపై నాకు నమ్మకం ఉంది. ఎన్నికలు జరపాలనే పట్టుదల వారిలో నాకు కనిపించింది. పార్టీ అన్న తరువాత అందులో అనేక భేదాభిప్రాయాలుంటాయి. కాదనలేము. వారిని స్పష్టంగా డిక్లేర్ చేయాలని కోరుతున్నాను. వీటితోబాటు మునిసిపాలిటీలకు కూడా ఎన్నికలు జరిపించాలని నా అభిప్రాయం. జిల్లా పరిషత్తు ఛేర్మెన్ గురించి ఏమీ చెప్పలేదు. అక్కడ సింబల్స్ ఇస్తారేమో అనుకుంటాను. పంచాయతీలకు, సమితులకు లేని సింబల్స్ పరిషత్తులకు ఎందుకు? మొత్తం మూడింటికి సింబల్స్ లేవంటే సరిపోతుంది. క్రింది నుంచి పై వరకు ఒకే విధానం ఉండాలి. సరైన పద్ధతిలో ఎన్నికలు జరిపించి సుస్థిరమైన లోకల్ బాడీస్ సృష్టించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి:-అధ్యక్షా, మా జిల్లాలో 350 మంది సర్పంచులు షెడ్యూల్ అయిపోయారు. ఇప్పుడు మార్చడం వల్ల కొంత న్యాయం జరిగింది. షెడ్యూల్డ్ ఏరియాల్లో నాన్-షెడ్యూల్డ్ వారికి అవకాశం లేకుండా పోయింది. సర్పంచ్‌కి వార్డు కమిటీకి డైరక్టు ఎలక్షన్ పెడతారని ఇందులో ఉంది. ఇంతకు సమితి ఎన్నికలలో సర్పంచిని కొనుక్కుంటే సరిపోయేది. ఇప్పుడు 400 మందిని కొనుక్కోవాలంటే కష్టం. క్యాంవ్సరన్ చేసుకోవడం కష్టమవుతుంది. ఖర్చు ఎక్కువ అవుతుంది. మంత్రిగారు ఆలోచన చేసి సమితికి డైరెక్ట్ ఎలక్షను పెడితే బాగుంటుంది. ముఖ్యమంత్రి అంజయ్యగారు ఢిల్లీ వెళ్ళారు. ఎన్నికలు జరుగుతాయో లేదో మంత్రిగారికి తెలిస్తే దానిని మాకు చెబితే మా ప్రాంతాలకు ఎల్లుండి వెళ్లిపోతున్నాము కాబట్టి మా ప్రజలు అడిగినప్పుడు చెప్పడానికి వీలుగా వుంటుంది. కాబట్టి ఆ నిర్ణయం చెబితే బాగుంటుంది.

(శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేస్తే మంచిగా వుంటుంది. 10 పర్సెంటు పైరవీస్ అన్నారు. హరిజనులకంటే పైరవీల్ రిజర్వేషన్ ఎక్కువ వస్తుంది. కొన్ని గ్రామాలలో కాళయ్యగారు చెప్పినట్లు 2, 3 కుటుంబాలవారు షెడ్యూల్ తెగలవారు వున్నా ఆ గ్రామం

షెడ్యూల్ గ్రామం ఆవుతుంది. ఎరుకలు ఆ గ్రామాలలో వుండకుండా పనిమీద అటూ, ఇటూ పోతారు. అటువంటి గ్రామాలు మా దగ్గర 4, 5 వున్నాయి. వైబ్రిబల్ పాప్యులేషన్ 10 పెర్సంటు వుంటే దానిని వైబ్రిబల్ గ్రామంగా తీసుకోవాలి. లేకపోతే వైబ్రిబల్స్ మీద మిగతా ప్రజలకు అసూయ పెరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మా ప్రాంతములో వారు తీసుకొన్న సూత్రం ప్రకారం చూస్తే ఒక్క షెడ్యూల్డ్ తెగ మనిషి కూడా లేని గ్రామాలు వున్నాయి. ఉప్పలపాడును షెడ్యూల్డ్ తెగ బ్లాక్‌గా ప్రకటించారు మా ప్రాంతములో. అక్కడ వైబ్రిబ్స్ లేరు. వీరి లిస్టులో వచ్చిన ఏ జాతి అక్కడ లేరు అలాంటి చోట పరిస్థితి ఏమిటో తెలియకుండా వుంది. ఎన్నికలకు నామినేషన్ ఫైల్ చేసే తేది 15 అంటున్నారు. ఇవాళ 5 వ తేదీ. ఇక్కడ చర్చ జరుగుతున్నది. మనం పాస్ చేసి కౌన్సిల్ కి పంపితే అక్కడ పాస్ అయి, తరువాత చట్టము అయి అమలులోకి వస్తుంది, ఆఫీసర్లు పరిశీలన చేసి ప్రకటించేలోగా నామినేషన్స్ వైము అవుతుంది. దగ్గరకు వచ్చేటప్పటికి ప్రకటించి తారుమారు చేయడానికా? సమితి ఎన్నికలు. చట్టములో వుండగా ఎందుకు అనుమానం అంటున్నారు. నామినేషన్ తీసుకోవాలి. ఇంకా ప్రకటించలేదు. జూన్‌లో పెడతామని ప్రభుత్వం అంటున్నది. అన్నింటికి ఒకేపారి ఎన్నికలు జరిపితే మంచిది. సమితికి ఒకసారి, జిల్లా పరిషత్తులకు ఒకసారి, గ్రామ పంచాయతీలకు ఒకసారి జరిపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయవద్దు. పార్టీ సింబల్స్ వుండాలి. లేకపోతే చాల తికమకగా వుంటుంది. పార్టీ సింబల్స్ యివ్వకపోతే వచ్చినవారు కోరిన సింబల్ అయినా యిచ్చే పద్ధతి ఉండాలి.

శ్రీ వి. జనార్దనరెడ్డి -కాశయ్యగారు చెప్పిన సవరణను బ పరుస్తున్నాను. ఆ సవరణ కూడా పెట్టవలసివుంటుంది. ఆ సవరణకోసం ప్రజలు చూస్తున్నారు. మంత్రిగారు ఆలోచించి ఆ సవరణను పెడితే బాగుంటుంది. వెంటనే ఎన్నికలు జరగవు. ఇదివరకు వైబ్రిబల్ గ్రామాలను అనౌన్స్ చేశారు. ఆ గ్రామాలు ఈ సవరణ ప్రకారం కాదని పంచాయతీ ఆఫీసర్స్ నోటిఫికేషన్ యివ్వడానికి నెలరోజులు పడుతుంది. దానిని మంత్రిగారు ఆలోచించాలి. డీలిమిటేషన్ ఎవ్వరూ కవర్ చేయలేరు. డీలిమిటేషన్ ఆఫ్ సమితులు చేయలేదు. కరీంనగర్ జిల్లాలోని గ్రామాలను వరంగల్లు సమితిలో కలిపారు. డీలిమిటేషన్ చేయకుండా ఎన్నికలను జరిపితే చాలా అవస్థ పడాలి. అందువల్ల డీలిమిటేషన్ వెంటనే చేయాలి. కాశయ్యగారి సవరణ పెట్టకముందు దేనికి పోయినా ప్రమాదమే.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి:— ఆక్టు ప్రకారం ఎస్. టి. వారికి 5 పర్సెంటు రిజర్వేషన్ వుంది. దానిని ఏ విధంగా చేయాలనేది పరిశీలించాలి. మంత్రిగారు తీసుకువచ్చిన సవరణను బలపరుస్తున్నాను. నాన్ షెడ్యూల్డ్ ఏరియాలలో ఎస్ టి. లకు అవకాశం కల్పించారు. చాల సంతోషమైన విషయం. ఈ సవరణవల్ల

నాన్ షెడ్యూల్డ్ ఏరియాలలో సక్రమముగా జరుగుతుందని మనవిచేస్తున్నాను. నా నియోజకవర్గములో 70 పంచాయతీలు వుంటే 8 పంచాయతీలు గిరిజనులకు 11 పంచాయతీలు హరిజనులకు పోయాయి. ఏమైనా అనుమానం వుంటే ఈ ఆక్టుద్వారా పోతుందని మనవిచేస్తున్నాను. హరిజనులకు గిరిజనులకు యిచ్చిన రిజర్వేషన్‌ని కాపాడవలసిన అవసరం వుంది. దీనికి వ్యతిరేకిస్తూ కొన్ని శక్తులు పని చేస్తున్నాయి దృఢమైన నమ్మకముతో ఎదిరించవలసిన అవసరం వుంది. సర్పంచ్‌కి ప్రత్యక్ష ఎన్నికలు. సమితి ఎన్నికలతో వారి పార్టీకి బలము వస్తుందో లేదో అని మార్చడానికి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ఉంది.

శ్రీ పి. రామచంద్రయ్య :— అధ్యక్షా, వార్డు మెంబర్లు, సర్పంచ్, సమితి అధ్యక్షులు ఈ ఎన్నికలన్నీ ఒకేసారి జరిగితే ఓటింగు సక్రమంగా జరుగుతుంది. ఖమ్మం జిల్లాలోని పరిస్థితి గురించి కాళయ్యగారు చెప్పారు. గ్రామ పంచాయితీలలో గిరిజనుడు అధ్యక్షుడుగా వున్న చోట్ల డబ్బు దుర్వినియోగం అయింది. గిరిజనులు చదువురాని వారు, అమాయకులు అయినవారు కావటం చేత ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు రికార్డులు తమ వద్దనే వుంచుకొని, అవసరమైనప్పుడల్లా సంతకం చేయించుకొని డబ్బును దుర్వినియోగం చేశారు. ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ప్రభుత్వం ఇంతవరకూ చర్య తీసికోలేదు. 25 పెర్సెంటు గిరిజనులు వున్న నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో కూడా అవకాశము కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ సి. చంద్రమౌళి :— అధ్యక్షా, గ్రామ పంచాయతీ, మునిసిపల్ సమితి ఎన్నికలను ఒకేసారి జరపాలని కోరుతున్నాను. ఈ ఎన్నికలను, పార్టీ గుర్తుతో జరిపితే బాగా వుంటుంది. ప్రభుత్వానికి ఖర్చు కూడా తక్కువ అవుతుంది. 1981 లో జనాభా లెక్కల సేకరణ జరిగింది. ఆ వివరాలు యింకా రాలేదు. సెప్టెంబరులో వస్తాయంటున్నారు. ప్రభుత్వం వాటిని ముందుగా తెప్పించి వాటి ప్రకారమే జూన్‌లో ఎన్నికలు జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— అధ్యక్షా, షెడ్యూల్డ్ కాస్ట్‌కు, షెడ్యూల్డు ట్రైబ్స్‌కు 5, 14 పర్సంటు రిజర్వేషన్ ఇచ్చారు. కాని అదీ అమలు జరగటం లేదు. గుంటూరు జిల్లాలో వినుకొండ తాలూకాలోని కొత్త ఉడ్డ వారి పాలెంలో సర్పంచ్ పోస్టును ఎస్. సి. వారికి రిజర్వ్ చేసినట్లు చెప్పబడింది. కాని ఆ గ్రామంలో ఎస్. సి. కులానికి చెందిన ఓటరు ఒక్కడు కూడా లేడు నోటిఫికేషన్ ఇచ్చేటప్పుడు ఇటువంటి పొరబాట్లు జరుగుతున్నాయి. చాలాచోట్ల అన్ని సమితులలో ఇలానే జరిగింది. కాని ఇటువంటి పొరబాట్లను సరిదిద్దే అవకాశం కన్పించడం లేదు. వాటిని సరిదిద్దే అవకాశం వుండేట్లు సవరణ తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. ధనలూర్యావతి :— అధ్యక్షా, పంచాయతీలు, సమితులు, మునిసిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలుజరపాలని మనవిచేస్తున్నాను ఎం.ఎల్ .ఏ లకు ప్రచారం చేసుకోటానికి అవకాశం వుంది. ఎక్కువ సార్లు తిరగకుండా ఒకేసారి ప్రచారం చేసుకోవచ్చు ప్రాధ్యమైన ఎన్నికలు జరపాలని, పార్టీ సింబల్‌లో జరపాలని మనవి చేస్తున్నాను. స్త్రీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి. రిజర్వేషన్స్‌లో న్యాయం జరిపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. ఉంగారెడ్డి :— అధ్యక్షా, దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు వుంది. నోటిఫికేషన్ ఇస్యూ అయింది. మా సమితిలో 70 వుంటే 22 గిరిజనులకు, హరిజనులకు డిక్లేర్ చేశారు. డిక్లేర్ చేసిన తరువాత రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు తీసుకు వచ్చారు. 1971 జనాభా లెక్కల ప్రకారం ఒక గ్రామంలో తప్ప మిగిలిన గ్రామాలలో ప్రైమిట్స్ లేదు. అయినా 9 గ్రామాలలో ఎస్. టి. లు వున్నట్లుగా ప్రకటించారు. హనుమకొండ సమితిలోని సంగం గ్రామంలో గాంధినగర్‌లో మూడు కుటుంబాలు మాత్రమే వున్నాయి. ఎస్. టి. లో లేని చోట్ల వున్నట్లు. వున్నచోట లేనట్లు పటేల్ పట్వారీలు ప్రకారు, ఇది సమంజసంగా లేదు కనుక 1981 లో జరిగిన సెన్సెస్ లెక్కలు తెప్పించుకొని సరిచేయాలి. కాళయ్యగారిచ్చిన ఎమెండ్‌మెంట్‌ను కూడా ఈ రోజే తీసుకువస్తే బాగుండేది. ఇప్పటికైనా తప్పును దిద్దుకొని మంత్రిగారు సవరణ తీసుకువచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం :— అధ్యక్షా, ఇందులో చిన్న అచ్చు పొరపాటువుంది. Under the Third provision for the words, to the population of the district, "to the areas" is printed. It is wrong. It should be corrected as "in areas". మొత్తం పై ఈ బిల్లును అన్ని పక్షాల సభ్యులు సమర్థించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సుందరయ్యగారు చెప్పింది ఆనాడు వున్న పరిస్థితులలో సాధ్యపడలేదు. తరువాత కంభం, విశాఖపట్టణం మొదలైన జిల్లాలలో కొంత సమాచారం తెలిసింది. కంభం జిల్లాలో 600 పంచాయితీలు వుంటే అందులో 18 పంచాయితీలు రిజర్వేషన్ క్రింద వెడుతున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్ల నుండి రిపోర్టు తెప్పించుకొని సవరించటానికి వీలుగా ఈ ఎమెండ్‌మెంటు తీసుకువచ్చాము, దీనిని సమర్థించినందుకు సంతోషం. (శ్రీ) కాళయ్యగారు ఇంకొక ప్రధానమైన సమస్య గురించి చెప్పారు. 2-00 p.m. షెడ్యూల్డు ఏరియాలలో ఉండే పరిస్థితి గురించి చెప్పారు. షెడ్యూల్డ్ ఏరియాలో షెడ్యూల్డ్ ట్రయిబ్స్‌నుంచి సర్పంచులు వచ్చేట్లు చేయాలని మన ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వం కాని కంకణం కట్టుకున్న సంగతి గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఇందులో రెండు సమస్యలు ఉత్పన్నం అయినాయి. ఆసలు ఆ గ్రామంలో షెడ్యూల్డ్ ట్రయిబ్స్ లేకపోతే ఏమి చేస్తాము అనేది ఒకమాట చెప్పారు.

ఉన్నప్పటికీ చాల స్వల్పంగా ఉన్నచోట ఎలాగ సాధ్యం అవుతుందనే విషయం గురించి చెప్పారు. దీని విషయంలో నేను మనవి చేస్తాను. అసలు ట్రయిబల్స్ లేనిచోట నామినేషను పడదు. అందుచేత ఆ ఎన్నిక నిలిచిపోతుంది. ఇటువంటి గ్రామాలు ఎన్ని ఉన్నాయనే దానిగురించి కూడా మేము రిపోర్టు తెప్పించుకోవడానికి ప్రయత్నం చేసాము. గౌరవసభ్యులు చెప్పిన మాట నిజం. ఇది కలెక్టర్లకన్నా శాసన సభ్యులకు అనుభవంలో ఎక్కువ తెలుసు. అటువంటి గ్రామాలలో ఎన్నిక నిలుపు చేయవలసిందిగా మేము కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేస్తాము అని మనవిచేస్తున్నాను. బహు స్వల్పంగా ఉన్నచోట ఏమి చేయాలన్నప్పుడు ఈ పర్సంటేజి నిర్ణయించడం ఈ తరుణంలో కష్టం అనిపిస్తున్నది. నేను ఒకటి అనుకొంటున్నాను. మన పంచాయతీలలో షెడ్యూల్డు కాస్ట్స్‌కు షెడ్యూల్డు ట్రయిబ్స్‌కు సీట్లు రిజర్వు చేస్తున్నాను. 25 మంది కన్నా ఎక్కువ కాకుండా షెడ్యూల్డు కాస్ట్‌వారు కాని షెడ్యూల్డు ట్రయిబ్స్ వారు కాని ఆ గ్రామంలో ఉంటే వారి ఆ రిజర్వేషను ఇవ్వవచ్చుననే ప్రొవిజను మన పంచాయతీ యాక్టులో ఉంది. రిజర్వేషను సందర్భంలో ఇచ్చినటువంటి ఆ ప్రాతిపదిక మనం తీసుకుంటే అది ఒకమాదిరి సబబు అవుతుందేమో కాని 25%, 80% అని పెట్టడం సబబు కాదని నేను అభిప్రాయ పడుతున్నాను. ఆ విషయంలో గౌరవసభ్యులంతా ఏకగ్రీవంగా వస్తే నేను ఇప్పుడే ఆ విధంగా అమెండుమెంటు తీసుకొని రావడానికి అభ్యంతరం లేదు. అయితే మళ్ళీ తేడా అభిప్రాయాలు ఉంటే కష్టం అవుతుంది. అటువంటి ఎలక్షను జరిపే నిలుపుచేసి ఆ తరువాత ఏమైనా అమెండుమెంటు తీసుకొని రావడానికి ప్రయత్నం అయాలి కాని ఇప్పుడు వాటిని కెలకడం ప్రారంభిస్తే ఎన్నికల తేదీలు నిర్ణయం అవుతున్నాయి కనుక ఇబ్బంది అవుతుంది. ఇప్పుడు రిజర్వేషన్లు నోటిఫికేషను మాత్రం వచ్చింది. ఇప్పుడు ఈ చట్టం ప్రకారం అయితే ఛేంజి చేయనక్కర లేదు. దానికి కావలసినదంతా ఆర్డరులో పెట్టి ఉంచాము. ఇప్పుడున్న ప్రకారం అయితే సవ్యంగా జరిగిపోతుంది. ఇప్పుడు మళ్ళీ ఏమైనా అమెండు మెంటు తీసుకొని వస్తే మళ్ళీ రీనోటిఫై చేయవలసివస్తున్నది అది కూడా 7వ తేదీలోగా చేయవలసి వస్తుంది. అందుచేత 25 మంది జనాభా ఉన్నటువంటిచోట అనేదానికి యావన్మంది సభ్యులు అంగీకరిస్తే అమెండు మెంటు చేస్తాము. లేకపోతే ఆ విషయంలో ఆ అమెండుమెంటుకు ఈ తరుణంలో సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ పి. సుందరయ్య :—25% ఎక్కువ అనుకంటే 15% అని పెట్టండి.

(శ్రీ పి. కేసవతారం :—అందులో ఒక ఇబ్బంది ఉంది. ఇప్పుడు పెట్టడానికి అభ్యంతరం ఉంది. రేపు పెట్టడానికి అభ్యంతరం లేదు. 7వ తేదీన మనం నోటిఫికేషను చేసేలోగా మళ్ళీ దీనిని రీనోటిఫై చేయవలసిన పరిస్థితి ఉంది కనుక 25 మంది ఉన్నారో లేదో చెప్పవచ్చు కాని పర్సంటేజి

కట్టాలంటేకుమయం కావాలి. ఎలక్షన్సు పోస్టుపోన్ అయ్యే పరిస్థితి వస్తుంది కనుక ఎడ్మినిస్ట్రేటివ్‌గా సాధ్యం అయ్యే పని కాదు. 25 మంది అని ఒప్పుకుంటే ఇప్పుడే పెడతాము లేదంటే అది అలాగే ఉంచి వేయండి.

(శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు :—25 అనేది తక్కువ అవుతుంది.

(శ్రీ పి. శేషావతారం :—షెడ్యూల్డు ఏరియాలో 25 జనాభా. అది జనాభా ప్రాతిపదిక మీద జరగాలి.

(శ్రీ పి. సుందరయ్య :—25 అనేది తక్కువ. జనాభాను బట్టి ఉంటుందని అంటున్నారు. మా అభిప్రాయం ప్రకారం 25 % ఉండాలని. అది మీరు ముఖ్యమంత్రిగారితో మాట్లాడి 25% కాకపోయినా 15 అయినా లేపు అయినా తెచ్చే దానికి ప్రయత్నం చేయండి. అది సాధ్యం కాదని మంత్రిగారు అనుకుంటే ఆ అయినా మెరుగే. ఆ అమెండుమెంటు అయినా రావడం మెరుగు. గిరిజన గ్రామాలు చిన్న చిన్నవి కనుక ఒక్కడ 25 మంది అయినా లేకపోతే మేము చెప్పిన 10% లేక 15% కు అయినా అంగీకరించండి. వాయిదా వేయకండి. ఇప్పుడే చేస్తే బాగుంటుంది. ఏదీ అంగీకరించకపోతే రేపు ఆదైనా గుడ్డిలో మెల్ల కనుక అంతవరకు అంగీకరించండి. రేపు కావలసివస్తే మంత్రిగారు చేయవచ్చు. అది వాయిదా వేయకుండా ఇప్పుడే తెస్తే బాగుంటుంది. అధ్యక్షా, మీరు దానికి పెర్మిషను ఇస్తే కొంతవరకైనా జస్టిస్ జరుగుతుందని నా ఉద్దేశం.

(శ్రీ పి. శేషావతారం :—పర్సంటేజి ప్రతిపాదన కనుక తీసుకొని వస్తే ఎల్లుండే మేము నోటిస్ చేయాలి. ఈవేళ ఈ బిల్లు పాస్ అవ్వాలి. రేపు గవర్నరుగారి సంతకం తీసుకోవాలి. ఎల్లుండే గెజిట్ నోటిఫికేషను ఇవ్వాలి. కనుక ఇప్పుడు అది ప్రారంభిస్తే ఈ కార్యక్రమాలన్నీ ఎల్లుండికి పూర్తి చేయలేము. నోటిఫికేషను పూర్తి కాదు. ఆ నోటిఫికేషనుకు ముందు ఈ రిజర్వేషను నోటిఫికేషను అక్కడ అమలు పరచవలసిన అవసరం ఉంది. అందుచేత అది ప్రస్తుతం సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. 25 మంది జనాభా కనీసం అనే మాటగా వారు అంగీకరించడానికి సిద్ధంగా ఉంటే ఇదిగో నా అమెండుమెంటు. ఈ అమెండుమెంటు ఏమిటంటే In the third proviso after the words 'in the scheduled areas" the words "where the population of S. T., in the village is not less than 25" shall be inserted....

(శ్రీ సి వెంచ్. కాళయ్య :—అధ్యక్షా, షెడ్యూలు ఏరియాలో ఏ ఏక్టుకి ఎమెండుమెంటు తేవాలి అన్నా మన పరువుకి రావలసిన అవసరంలేదు. గవర్నరు గారు చేయవచ్చును. దీనిని మీరు పరిశీలించవచ్చు. అందుచేత 100 పెర్సన్స్ అని ఆల్టర్ చేయడానికి వీలు ఉంటుందేమో చూడండి.

(శ్రీ వి శేషావతారం :—వర్సన్సు అని పెట్టడానికి సాధ్యంకాదు. పాపులేషనుమీద పెట్టాము. 25 ఒప్పుకుంటేనే ఇప్పుడు ఉంది లేకపోతే లేదు అని చెప్పి తమకు మనవిచేశాను ఇది ఒప్పుకునే ఇచ్చాను దీనిని తిరగతోడవద్దు. గవర్నరుగారు తిసుకువచ్చేది మెడ్యూల్డ్ ఏరియాస్‌లో. కాని ఇది మనము చేసే చట్టము కనుక మనమే మార్చుకోవాలి. వారు మార్చేది ఇందులో పేరొక్కపోతే దానివల్ల ప్రయోజనం లేదు. ఇకపోతే సుందరయ్యగారు ఇంకా కొంతమంది ఈ ఎమెండుమెంటు అన్నీ కూడా చెసిన తప్పులు దిద్దుకున్నాము అని చెప్పి వారు అన్నా మేము సిగ్గు పడవలసిన అవసరం లేదు. మంచి జరగవలసి వచ్చినప్పుడు నిర్మొహమాటంగా చేయడానికి సిద్ధముగా ఉంటాము కనుక అందుచేత మంచి చేసేదానికి సవరించడానికి సిద్ధముగా ఉన్నాము అనే క్రెడిట్ మాకే దక్కుతుంది. మా పార్టీలో అనేక భిన్నాభిప్రాయాలు ఉన్నాయి అన్నారు. దానికి కూడా మేము గర్వపడాలి. ఎందుకంటే ఒకే అభిప్రాయం ఉన్న పార్టీ గాని, ఒకే అభిప్రాయం ఉన్న ఏ సంస్థగాని రాణించదు, భాసించదు. పది అభిప్రాయాలు ఉంటే అది ఒక జీవనదిలాగా ప్రవహిస్తూ ఉంటుంది. దానికి చలనంలేదు. అదే ప్రజాస్వామికం. పది అభిప్రాయాలను విని దానిలోనుంచి వెన్న తీసినట్లుగా తీసి ఒక నిర్ణయం చేయడం అనేది మా కాంగ్రెస్ సంస్థ యొక్క గొప్ప సాంప్రదాయం. అందుచేత ఆ సాంప్రదాయము కలిగినందుకు మేము గర్విస్తున్నాము. అందుచేత వాలుగు అభిప్రాయాలు కలిగి ఉన్నందుకు మేము న్యూనత చెందవలసిన అవసరంలేదు. ఇది గ్రామీణ వ్యవస్థలో పెద్ద కదలిక. అటువంటప్పుడు ఇక్కడ మన విజ్ఞత ఉపయోగించి ఇలాభాగుంటుంది అని చేస్తేనే గాని ఏదీ ఫుల్‌ఫిల్ కాదు. ఒక ప్రయోగము మాత్రమే అంతేగాని ఇదే మంచిది అని ఎవరూ చెప్పలేరు ఈ త్రిస్థాయి పద్ధతి మనం ఎక్స్‌పెర్మెంటు చేస్తే ఒకవేళ సవ్యంగా పనిచేయనటువంటి పరిస్థితి కనుక కలిగినట్లయితే మొత్తం వ్యవస్థ అంతా దెబ్బ తింటుంది అనే భయము సంకోచము ఉంది. చాల జాగ్రత్తగా దీనిని ఒకటికి రెండుసార్లు గమనించి అందరి అభిప్రాయాలు సేకరించి శ్రద్ధతో చేస్తున్నాము. ఎలక్షన్సు జరగడం ఖాయం. కాని చేసింది ముందు ముందు 5 సంవత్సరాలు తరువాత ఇదేదో చేశారు కొంప అంటించారు అనే చెడ్డపేరు రాకుండా చేయవలసిఉంది. పంచాయతీ ఎన్నికలవరకు పార్టీ ప్రసక్తి లేకుండా ప్రస్తుతం ఉంది కనుక దీనిని ఖచ్చితముగా మే 27వ తారీఖున జరుపుతాము. వాలుగు విడతలలో పూర్తి చేస్తాము సుందరయ్యగారు ఒక సూచనచేశారు. డైరెక్టు ఎలక్షన్సు పెట్టండి లేకపోతే కాంపులు పెట్టడానికి ధనము ఇతరమార్గాలు పనిచేయడానికి అవకాశం ఉంటుంది, పూర్వపు పద్ధతి పెడితే మాత్రము అది చాల దుష్పరిణామాలకు దారి తీస్తుంది అని అన్నారు. వారి అభిప్రాయముతో నేను ఏకీభవిస్తున్నాను. అందుచేత దీనికి ఒక నిర్దుష్టమైన అభిప్రాయానికి వచ్చి ఆ ఎన్నికలకు దీనికి కూడా నోటీసు ఇవ్వడానికి కావలసిన పథకం ఏదైతే ఉందో దానికి అనుగుణ్యంగా చేద్దాము అనేటటువంటి కోరిక ఉంది. మిత్రుల అందరి

అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే దీనికి ఒక నిర్ణయం చేయడం జరుగుతుందని ఎన్నికలు జరగడం ఖాయము అని హామీ ఇస్తున్నాను. ఇక రెండవది 71 సెన్సస్ 81 సెన్సస్ ఇది ఏదో కోర్టులో చాలంజి చేయబడుతుంది కాని దానికి మన ప్రభుత్వంలో ఉండే లా డిపార్టుమెంటు దీనిని బాగా ఆలోచించి సాధ్యమైనంతవరకు కోర్టులనుంచి ఆక్షేపణ లేకుండా చర్యలు తీసుకున్నాము. దీనికి ప్రత్యేకంగా ఒక ప్లీడరుని కూడా వేసి చేయడం జరిగింది. ఆయన కోర్టులకు తిరుగుతూ ఈ ఎలక్షన్సు అయ్యేవరకు రిట్టులు అవి చూస్తూ తగిన కట్టుదిట్టాలు చేస్తారు. కాబట్టి దీనిని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

Mr. Speaker :—Now the question is:

that "The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithics and Zilla Parishads Acts (Second Amendment) Bill, 1981 betaken into consideration."

(pause)

The motion was adopted.

Clause 2

Sri P. Seshavatharam : Sir, I move:

For Sub-clause (a) (1) of Clause (2) substitute the following:—

" (a) in the third proviso, after the words 'in the Scheduled Areas', the words 'where the population of the Scheduled Tribas in the village is not less than twenty five', shall be inserted and for the words 'to the total population of the district', the words 'in the areas other than the Scheduled Areas of the District in which this Act extends, to the total population in such areas shall be subtituted.

Mr. Speaker :—Amendment moved.

The question is:

"For Sub-Clause (a) (1) of Clause (2) substitute the following:

(a) in the third proviso, after the words 'in the Scheduled Areas the words 'where the population of the Scheduled Tribes in the village is not less than twenty five", shall be inserted and for the words 'to the total population of the district', the words 'in the areas other than the Scheduled Areas of the District in which this Act extends, to the total population in such areas' shall be substituted.'

(pause)

The amendment was carried.

Mr. Speaker:—The question is:

clause 2, as amended, do stand part of the Bill.

(pause)

The motion was adopted and clause 2, as amended, was added to the Bill.

Mr. Speaker:—The question is;

clause 3, 1, Enacting Formula and Long Title do form part of the Bill.

(pause)

The motion was adopted and clauses 3, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Seshavataram:—Sir, I beg to move:

The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Second Amendment) Bill, 1981 be passed

Mr. Speaker:—Motion moved.

(pause)

The question is:

The Andhra Pradesh Gram Panchayats and Panchayat Samithis and Zilla Parishads Acts (Second Amendment) Bill, 1981 be Passed.

(pause)

The motion was adopted and the Bill was Passed.

Mr. Speaker:—Now the House stands adjourned to meet again at 8.30 A.M. on 6 th May, 1981.

(The House then adjourned to meet again at 8.30 A.M. on Wednesday, the 6th May, 1981.)